APCC చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి కడప పెద్ద దర్గా ను సందర్శించారు

వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 20 నవంబర్ 2024

యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడి

: పలువురిపై కేసు నమోదుచేసిన పోలీసులు

బద్వేలు, నవంబర్ 19 (ప్రభాతవార్త):

పట్టణంలోని సిద్దవటంరోడ్డు సీఎస్ఐ చర్చివద్ద మంగళవారం యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడిచేశారు. వివరాల మేరకు కోటవీధికి చెందిన హర్షవర్ధన్ అనే యువకుడు సీఎస్ఐ చర్చివద్ద ఉన్న తన తల్లికి లంచ్ బాక్స్ ఇచ్చి తిరిగి వస్తుండగా మరో బైక్ తగలడంతో ఆ వ్యక్తిని ఆపి ప్రశ్నించారు .దీంతో మరో నలుగురు అక్కడికి చేరుకుని యువకుడిని ప్రశ్నించడమే కాకుండా దురుసు ప్రవర్తనతో మాట్లాడి చితకబాదారు. చుట్టుపక్కలవారు యువకుడిని కొట్టేది చూసి, అతడిని కొట్టకుండా అడ్డుకున్నారు. అనంతరం హర్షవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు విచారించిన సీఐ రాజగోపాల్ సుమిత్రానగర్‌కు చెందిన జాఫర్, నాయబ్, ఓబులేసులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

అపార్ ఐడి, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ లింక్ పనుల్లో పురోగతి సాధించాలి... ఆధార్ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

చిన్నమండెం నవంబర్ 19, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి కార్యాలయం మరియు పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం, చిన్నమండెం ఎంపీడీఓ కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో... సీఎమ్ఓ పీజీఆర్ఎస్ దరఖాస్తులు, రెవిన్యూ సేవలల్లో భాగంగా మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, ఎన్ సిపిఐ బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఓ మరియు పిజిఆర్ఎస్‌లో అందిన పిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలి. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిష్పక్షపాతంగా విచారణ చేసి పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా మరియు దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిల్లో గృహ నిర్మాణం ప్రగతిపై సమీక్షించి, లబ్ధిదారులను చైతన్యపరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. అలాగే రీచ్‌ల నుంచి ఇసుకను ఏ వ్యక్తి కూడా యంత్రాలు వినియోగించవద్దని, దీనిపై తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని తహశీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఇసుకను యంత్రాలతో తోడడం, టిప్పర్లతో తరలించడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదరు యంత్రాలు, జేసీబీలను సీజ్ చేసి జరిమానాలు విధించాలన్నారు. విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్‌కు సంబంధించి పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వీఆర్వో మరియు పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ మరియు స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలి. పనిని వేగవంతం చేయడానికి పాఠశాలలు మరియు కళాశాలల నుండి అపార్ పూర్తి చేయని డేటాను పొంది ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో... అలాంటివారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలి. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలి. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ విద్యార్థి లేదా తల్లిదండ్రులు అపార్ ఐడి లేదా ఆధార్ దిద్దుబాట్లు పొందడంలో లేదా ఏ రకమైన సర్టిఫికేట్‌లను పొందడంలో ఇబ్బంది పడకూడదని సూచించారు. తహశీల్దార్, ఎంపిడిఒ, డిటిలు ప్రతిరోజూ ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న పల్లె పండుగ పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి పనులు నాణ్యతగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

ఆధార్ కేంద్రాల్లో ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలు

ఆధార్ కేంద్రాల్లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధార్ కేంద్ర నిర్వాహకులకు సూచించారు. మంగళవారం చిన్నమండెం మండల పర్యటనలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న మీసేవ ఆధార్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక రోజుకు ఎంత మందికి సేవలు అందిస్తున్నారు, ఎలాంటి సేవలు అందిస్తున్నారని కేంద్ర నిర్వహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న అర్జీదారులతో ఏ సమస్యపై వచ్చారు, ఒక్కొక్క సమస్యపై ఆధార్లో మార్పులకు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారని అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు ఆధార్ కేంద్రం నిర్వహకులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నాణ్యతలో రాజీ పడకుండా సీసీ, బీటీ రోడ్లను వేగవంతంగా పూర్తి చేయాలి..

పల్లె పండుగలో భాగంగా వండాడి గ్రామపంచాయతీ తూర్పు పల్లె హరిజనవాడలో 280 మీటర్లు, 3 మీటర్ల వెడల్పుతో రూ. 10లక్షలు అంచనాతో నిర్మించిన సిసి రోడ్డును కలెక్టర్ పరిశీలించారు. అలాగే గొర్ల ముదివేడు నుంచి వండాడి గ్రామం వరకు 1.6 కిమీల మేర రూ.కోటి అంచనా ఖర్చుతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు ను నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణ నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదని పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పీడి సత్యనారాయణ, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, వీఆర్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎంఈఓ లు, ఏపీడీలు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

గాలివీడు, నవంబర్ 19(ప్రభాతవార్త):

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను హెచ్చరించారు. మంగళవారం గాలివీడులో పర్యటించిన ఆయన స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అపార్ జనరేషన్, హౌస్ హోల్డ్ సర్వే, ఎన్‌సీపీఐ ఆధార్ అనుసంధానం, గృహ నిర్మాణ పురోగతిపై శాఖల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాజాగా విద్యార్థులందరికీ ఎల్ఆర్‌బీడీ సర్టిఫికెట్లు జారీ చేసి పనులు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అపార్ రిజిస్ట్రేషన్లో అధికారులో సమన్వయంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు సహాయం చేయాలన్నారు. బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధాన్ని పూర్తి చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. ఇంకా లబ్దిదారులందరినీ చైతన్యపరచడం ద్వారా గృహాల పురోగతిని మెరుగుపరచాలని, దశల వారీగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు రుణాలను మంజూరు చేయాలని ఏపీఎం సుబ్రమణ్యంకు సూచించారు. వీఆర్ఓలను ఉద్దేశించి మాట్లాడుతూ భూసమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. అనంతరం గ్రామ సర్వేయర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన కాలనీల్లో హద్దు రాళ్లపై బొమ్మలను తొలగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరచుకోకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

రాయచోటి, నవంబరు 19, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాను ఓడీఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ హాలులో గ్రామీణ నీటి పారుదల శాఖ మరియు పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అందులో భాగంగా ఈనెల 19 నుంచి డిసెంబరు 10 వరకు మన మరుగుదొడ్డి - మన గౌరవం నినాదంతో మరుగుదొడ్డి వాడడం ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం అని జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డీపీవో బాలకృష్ణారెడ్డి, డ్వామా పీడీ వెంకట రత్నం, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, డీఎంహెచ్ఓ డా.కొండయ్య, డీఆర్డీఏ, ఐసీడీఎస్ పీడీలు సత్యనారాయణ, రమాదేవి, డీఈవో సుబ్రమణ్యం, సమాచార శాఖ డీపీఆర్ఓ పురుషోత్తం, మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, వివిధ శాఖ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లస్‌టు ఉన్నత పాఠశాలను వేధిస్తున్న బోధకుల కొరత

ఉన్నత పాఠశాల సిబ్బందితోనే సర్దుబాటు... ఉత్తీర్ణతపై పిల్లల తల్లిదండ్రులు ఆందోళన.... జిల్లా విద్యా అధికారులు స్పందించాలంటున్న మండల ప్రజలు.

చిట్వేలి, నవంబర్ 19, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ(పీఎం శ్రీ) విధానంలో భాగంగా పలు ఉన్నత పాఠశాలలకు ప్లస్ టు పదోన్నతి లభించింది. ఈ క్రమంలో చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఈ ఏడాది (2024) నుంచి లబ్ధి చేకూరింది. సీఈసీ,ఎంపీసీ గ్రూపులకు అవకాశం లభించింది. జిల్లాలో పేరొందిన ఈ పాఠశాలలో గత ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, సాహ ఉపాధ్యాయుల కృషితో అన్ని విభాగాలలో పూర్తిస్థాయిలో 78 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ చదివేందుకు చేరారు. అయితే పై రెండు గ్రూపులతో పాటు తెలుగు,ఇంగ్లీష్ మరియు ఇతర పాఠ్యాంశాలను బోధించడానికి 8 మంది బోధకులు అవసరం కాగా, జిల్లా విద్యాశాఖ నుంచి ఏ ఒక్కరూ బోధన సిబ్బంది నియామక ప్రక్రియ జరగకపోవడం విచారకరం. ఉన్నత పాఠశాల తరగతులను బోధించే సిబ్బంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా విద్యను బోధిస్తున్నారు. కాగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించి ప్రత్యేక తర్ఫీదుపొంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యను బోధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.దీనితో బోధనాపరంగా ఇక్కడ విద్యార్థులకు న్యాయం జంగడం లేదన్న విమర్శలు లేకపోలేదు. అధిక విద్యార్థుల సంఖ్య ఉన్న ఈ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యను బోధించడమే కష్టతరం. అలాంటిది ఉన్న బోధనా సిబ్బందే ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యను బోధించాల్సి ఉండడంతో వారు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వ్యయా ప్రయాసాలకు భయపడి తమ పిల్లలు స్థానికంగానే చదివే అవకాశం వచ్చిందని ముందుగా సంతోషపడ్డ తల్లిదండ్రులకు ఈ ఇబ్బంది పెద్దఆలోచనగా మారింది. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత ఎంత మేరకు సాధ్యమని మదన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బోధనా సిబ్బంది ఏర్పాటుపై ప్రత్యేక చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు,చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

పనిభారం అధికంగా ఉంది.పదవ తరగతి లోపు పిల్లలతో పాటు, ప్లస్ టు తరగతులు బోధించడానికి ఇబ్బంది పడుతున్నాం. పనిభారంతో ఒత్తిడికి లోనవుతున్నాం. సిబ్బంది నియమిస్తేనే సరైన న్యాయం.

పసుపుల రాజశేఖర్,ఇంగ్లీష్ బోధకుడు.

ఇంటర్మీడియట్ పిల్లలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నాం. ప్రత్యేక సిబ్బందిని నియమిస్తేనే మేలు జరుగుతుంది.పిల్లలు మెరుగైన ఉత్తీర్ణత సాధించడానికి వీలవుతుంది. అధికారులు పిల్లల భవిష్యత్తును గమనించాలి.

జింకా.వెంకటరమణ,గణిత బోధకుడు.

ఉపాధి హామీ పథకంలో అవినీతి బాగోతం..!

- మస్టర్లలో మాయాజాలం
- హాజరు పట్టికలో ప్రజెంట్, పనులు జరిగే చోట అబ్సెంట్
- పనులలో అందరు అధికారులు తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని గుసగుసలు

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

భారతదేశంలో పేద ప్రజలు గ్రామాలు విడిచి బతుకు దెరువు కోసం పూట గడవక వలసలు వెళ్తున్నారనే కారణంతో పేద ప్రజలు ఇళ్లు విడిచిపెట్టి వేరే ప్రాంతాలకు వెళ్లరాదని జీవన భృతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ పథకం ముఖ్య ఉద్దేశం పేద ప్రజలు వలసలు నివారించేందుకు. కానీ కొంత మంది ఈ పథకాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలు సంపాదనకు పరుగులు తీస్తూ లక్షల రూపాయలు జేబులో వేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు కొందరు అధికారులు మరికొంత మంది గతంలో ప్రస్తుతం బడా బాబులు, రాజకీయ పరపతి ఉన్న వారు ఈ పంతాన్ని ఎంచుకొని ఉపాధి హామీ ద్వారా పథకానికి తూట్లు పొడుస్తూ వారి జేబులు నింపుకుంటున్నారనే గుసగుసలు వినబడుతున్నాయి. పథకంలో తవ్వేకొద్ది అవినీతి వెలుగు చూస్తోందనే ఆరోపణలు లేకపోలేదు. గతంలో ఓబులవారిపల్లెలో కూడా మస్టర్ల మాయాజాలం నిగ్గుతేల్చే నిజాలు బయట పడ్డాయి. ఏది ఏమైనా అధికారుల పర్యవేక్షణా లోపం శాపంగా మారడంతో ఉపాధి హామీలో అవినీతికి హద్దు లేకుండా పోతోంది. రోజుకు కనీసం 4 పేర్లు మస్టర్‌లలో నమోదు చేసుకొని ఎవరికి అనుమానం రాకుండా అధికారులతో మమ అనిపించుకుంటూ కింది స్థాయి నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు ఒప్పందాలు చేసుకొని తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. గత ప్రభుత్వంలోలా ఈ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినట్లు కూడా తెలుస్తోంది. ఏది ఏమైనా ఫీల్డ్ అసిస్టెంట్లు కొందరు అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవరూ కనుక్కోలేరు. ఈ కూటమి ప్రభుత్వంలో దోచుకో దాచుకో అనే పంతాను మార్చుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని సమాచారం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు సంబంధించి పనులకు సగం సబ్సిడీతో ప్రభుత్వం సగం రైతు సగం డబ్బులు చెల్లించి ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేసి రైతులకు అన్ని విధాలలా ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతన్నలు అటు ఆర్థిక విశ్లేషకులు మేధావులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉపాధి హామీ అవినీతిపై ఏపీవోను వివరణ కోరగా ఇటీవల సోషల్ ఆడిట్ జరిగింది. అప్పుడు కూడా ఎవరు మా దృష్టికి తేలేదని అప్పుడప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నామని పేర్లు మార్చిడి అలాగే కువైట్‌కు వెళ్లిన వారి పేర్లు ఉంటే వాటిని పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఫీల్డ్ వర్క్ విజిట్ చేసి గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

కడప కార్పొరేషన్, నవంబరు 19 ప్రభాతవార్త:

మహిళలు ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారరంగాలలో రాణిస్తున్నారని, ఇప్పుడు చదువుకుంటున్న బాలికలు కూడా చదువుకొని అన్నిరంగాల్లో రాణించాలని స్టెప్ సీఈఓ సాయి గ్రేస్, మహిళా పారిశ్రామికవేత్త శ్రీమతి అసంతమ్మ, సఖి సెంటర్ అశ్విని, ఆర్టిస్ట్, సీనియర్ ఫ్యాకో సర్జన్ డా.ఎస్. మాధవి, ఎస్.కె. ఆర్ అండ్ ఎస్.కె. ఆర్ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వేముల సలీం బాషాలు ఆకాంక్షించారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో కడప జిల్లా కేంద్ర గ్రంథాలయం అధికారులు మంగళవారం ఉదయం ఎస్.కె. ఆర్ అండ్ ఎస్.కె. ఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో మహిళా దినోత్సవం నిర్వహించబడినది. మధ్యాహ్నం 2.30 నాగార్జున మహిళా డిగ్రీ కాలేజీ ఉమ్మడి కడప జిల్లాపై పరిజ్ఞానం అనే అంశంపై కడప నగరంలోని 7 పాఠశాలల నుండి 7 నుండి 10 వ తరగతి వరకు 7 గ్రూపు లకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కడప ఆకాశవాణి అనౌన్సర్ శ్రీ శీ.గంగాధర్, మహిళా డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ డా సుబ్బారెడ్డి, రవి శేఖర్, హిస్టరీ వారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. 7 గ్రూప్ లలో మొత్తం 28 మంది విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, సురేష్, రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్, వెంకట రమణ, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వే రాళ్లపై జగన్ పేరు తొలగింపు

దువ్వూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూ రీ సర్వేలో బాగంగా సర్వే రాళ్లపై ముద్రించిన వైఎస్సార్ జగనన్నా భూ రక్ష అనే పేరును సర్వే రాళ్లపై తొలగించే కార్యక్రమాన్ని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా మంగళవారం తెలుగుగంగ బంగ్లాలో ఉన్న సర్వే రాళ్లపై జగనన్న భూ రక్ష అనే పదాలను తొలగించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు 1000 రాళ్లపై పేర్లు తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం పేర్లు తొలగింపు కార్యక్రమాన్ని జిల్లా సర్వే అధికారులు మురళీ కృష్ణ, వెంకటేష, బాలాజి, మండల సర్వేయర్ పద్మావతిలు పర్యవేక్షించారు.

అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు

కడప నవంబర్, 19: ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాల్ నందు అంగవ్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం, నీటి వసతి ల పై ఐ సి డి ఎస్, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2389 అంగన్వాడీ కేంద్రాలున్నాయని, వాటిలో 378 అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలలో ఉన్నాయన్నారు. సదరు అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, నీటి వసతిని కల్పించాలని అన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 36 వేల చొప్పున నిర్మిచాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం కొరకు రూ. 1 కోటి , 36 లక్షల, 18 వేలు ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖల బ్యాంకు ఖాతాల లో జమచేయడం జరిగిందని, అలాగే 548 అంగవ్వాడి కేంద్రాలలో నీటి వసతి కొరకు రూ. 93 లక్షల, 16 వేలు ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖల బ్యాంకు ఖాతాల లో జమచేయడం జరిగిందన్నారు. వీటన్నింటినీ డిసెంబర్ 31 వ తేదీలోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పిడి శ్రీలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

కడప నవంబర్, 19: ప్రభాతవార్త:

ఆకాంక్ష జిల్లాల (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్) ఆశయాలకు అనుగుణంగా అధికారులు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతి"పై సంబందిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి) ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

నేడు కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

గోపవరం, నవంబర్ 19 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణంలోని వెంకటయ్యనగర్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, వెంకటయ్యనగర్ వాసులు తెలిపారు. ఈ నెల 18వ తేదినుంచి నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టామహోత్సవ కార్యక్రమం నేటితో ముగియనుంది. ఇందులో బుధవారం ప్రాత:కాల గర్తపూజ, యంత్ర ప్రతిష్ట హోమము, శాంతి పౌష్టిక హోమములు ,విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట , ధ్వజ శిఖరకలశ ప్రతిష్ట, పూర్ణాహుతి ,శాంతి హోమము కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సీతారామ లక్ష్మణ కోదండరామస్వామి విగ్రహాలతోపాటు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సీతారామ కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

వెలుగుస్కూల్‌చే దివ్యాంగులకు హియరింగ్ ఎయిడ్ పంపిణి

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :

హియరింగ్‌ఎయిడ్‌ను అందిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అమ్మ చెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు హియరింగ్ ఎయిడ్‌ను అందజేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు 70ఏళ్ళ గల వృద్దునికి సిపి ఛైరెను అందజేశారు. తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె గ్రామం బలకవారిపల్లెలో నివాసం ఉన్న చుక్క శంకరప్పకు హియరింగ్ ఎయిడ్‌ను, చిప్పిలిలో ఉన్న పెద్ద నరసింహులకు సిపి ఛైర్‌ను అందజేయడం జరిగింది. సేవా దృక్పథంతో ఈ ఉపకరణాలను అందించేందుకు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

పంటల భీమాతో రైతులకు ధీమా

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రబీలో సాగుచేసిన పంటలకు ప్రీమియం చేసుకుంటే దెబ్బతిన్న పంటలకు ఇన్సూరెన్స్ లభిస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పిచ్చిలవాండ్లపల్లె, ముదివేడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రబీసీజన్‌లో వేరుశెనగ, టమోటా పంటలకు రైతులు సమీప మీ సేవా కేంద్రాల్లో ప్రీమియంచెల్లించాలని ఆయన కోరారు. పంటలకు చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ పద్ధతులపై వివరించారు. టమోటా పంటకు ఆకుమాడు తెగులు నివారణకు కాపర్ హైడ్రైడ్ రెండు గ్రామాలను ఒక మిల్లిలీటర్‌ల కలపి పిచకారి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాసులు సూచించారు. అదే విధంగా కురబలకోట, ముదివేడు రైతుసేవాకేంద్రాల్లో బోర్లకింద సాగుచేసే రైతులకు సబ్సిడీపై విత్తనపు వేరుశెనగ కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వ్యవసాయ శాఖ శివకుమార్, కురబలకోట ఏఓ రాధ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 25మందికి ఉద్యోగాలు

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

ధృవపత్రాలు అందజేస్తున్న దృశ్యం

అంగళ్ళకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన టాటా స్ట్రైవ్ కంపెనీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించిన ట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఈ ఇంటర్వ్యూల్లో 50మంది పాల్గొనగా 25 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరికి ఏడాదికి 3నుంచి3.50లక్షల వరకు వేతనం కంపెనీ ఇవ్వనున్నట్లు ప్లెస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంటు అఫీసర్, కంపెనీ ప్రతినిధి హెచ్‌ఆర్ అఖిల్‌లు అధ్యాపకులు అభినందించారు.

అక్రమ లేవుట్లతో మోసపోకండి : ఎంపిడిఓ

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

అక్రమ లేవుట్లలో ఇంటి స్థలాలు కొనుగోలుచేసి ఆర్థికంగా నష్టపోరాదంటూ ఎంపిడిఓ గంగయ్య, అంగళ్ళు సెక్రటరీ ఉదయ్‌కుమార్‌లు తెలిపారు. మంగళవారం అంగళ్ళు గ్రామ పంచాయితీ పరిధిలో టమోటా మార్కెట్‌కు సమీపంలోని మలిపెద్దివారిపల్లె వద్ద వేసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని ప్రజలకు సూచించారు. ల్యాండ్ కన్వర్షన్, పంచాయితీ అప్రూవల్ కానందున ప్లాట్లు కొనుగోలుచేసి ఇబ్బందులు కొనితెచ్చుకోరాదని సూచించారు. రియల్టర్లు అక్రమంగా ప్లాట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. అనంతరం అక్కడ నోటీస్‌బోర్డును ఏర్పాటుచేశారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి

రాయచోటి, నవంబరు 19, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. అనేక విప్లవాత్మక ప్రాజెక్టులు, సాహసోపేతమైన నిర్ణయాల ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహద పడిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్‌ఖాన్, చాంద్‌బాషా, రమణమ్మ, నాగలత, బాబా సర్దార్, ఎన్నారై, ఎన్నారై సైఫుల్లా, సద్దాం, ఇమ్రాన్, ఇలియాజ్, జబీర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎఫ్‌ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమస్యాత్మక ప్రదేశాలు తనిఖీ

సిద్దవటం, నవంబరు 19, ప్రభాతవార్త:

మండలంలోని ఫారెస్ట్ అటవీశాఖ సమస్యాత్మక ప్రాంతాలను మంగళవారం కడప ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ రాజశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి బేస్ క్యాంప్ సాకిరేవులు, బండిగానిసెల, రోళ్లబోడు వంటి ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందికి, వన్యప్రాణి సంరక్షణ, ఎర్రచందనం, పరిరక్షణపై సిబ్బందికి పలు విలువైన సూచనలు అందించామని అటవీ ప్రాంతంలో కొండ సంపద తరలిస్తే చర్యలు తప్పవని కొన్ని ప్రాంతాల్లో బృందాలుగా విడిపోయి నిఘా వేగవంతం చేశామని వన్యప్రాణులు వేటాడినా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్‌వో మదన్‌మోహన్‌రెడ్డి, సిద్దవటం అటవీ క్షేత్రాధికారి కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్‌బీవో విశ్వనాథ్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగుల జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగం పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు కోరారు. మంగళవారం తంబళ్లపల్లె టీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ ఆఫ్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ డిస్ట్రిక్ట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి నెల నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తామని నిరఉద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. 26 మంది అభ్యర్థులు హాజరు కాగా 12 మంది రూ.12వేల నుంచి రూ.23వేలు జీతంతో పలు కంపెనీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఐటీఐ కళాశాల సిబ్బంది అశోక్, సురేంద్రబాబు, రమణ, వరప్రసాద్, ఏపీఎన్ ఎస్‌డీసీ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

ఎంపీసీ అకౌంట్లపై ఉద్యోగులు సహకరించండి

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఎంపీసీ అకౌంట్లు చేయించడంలో సచివాలయ సిబ్బంది పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు సహకరించాలని ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుక్కరాజుపల్లి, కోటకొండ, గోపిదిన్నె, కొటాల పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ అకౌంట్లు ప్రతి కుటుంబానికి కలిగి ఉండేలా చూడాలని ప్రతి లబ్ధిదారుల వద్ద రూ.200 డిపాజిట్ చేయించి అకౌంట్ ఓపెన్ చేయించాలని సూచించారు. అనంతరం పంచాయతీల పనితీరు, గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాల నిర్వహణపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది నిత్యం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికార పార్టీ నాయకుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

54 మంది ఉద్యోగులు తొలగింపు

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీఎండీసీలో గత ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు సిఫార్సులు మేరకు ఉద్యోగుల నియామకమైన 54 మందిని విధుల నుంచి తొలగించినట్లు అధికారికంగా సమాచారం అందించి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలుకల్పించాలని ఉద్దేశంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు దాదాపు 123 మంది లిస్ట్ అవుట్ చేయగా వాటిని పరిశీలించి ప్రక్షాళన చేపడుతున్నట్లు సమాచారం ఏది ఏమైనా ఏపీఎండీసీ అధికారులు కూటమి నాయకులు సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తూ అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు పంపిణీ చేసే విధంగా ప్రక్షాళన చేపడుతున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఏది ఏమైనా విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి ఎండీ ఆదేశాల మేరకు ఉద్యోగుల తొలగింపు తదితర విషయాలు మంగంపేటకు సీపీఓకుఈడీ కేదార్‌నాథ్‌రెడ్డి ద్వారా మెయిల్ పంపుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై సీపీవోను వివరణ కోరగా అంతా రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎండీసీపై అధికారులు ఆదేశాల మేరకే మేము విషయం నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తున్నామని వారు వివరించారు.

రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్

కడప లీగల్, నవంబరు 19, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాదాన్యతను తెలిపారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబరు 15100పై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఏమైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితులను మరియు జిల్లా న్యాయ సమితులను మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడపను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ఖైదీలు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ టాయిలెంట్ డే

పెండ్లిమర్రి, నవంబరు 19, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం గ్రామంలో మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, టీడీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శులతో సత్కరించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో యూనిఫాం, గ్లౌజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

పెండ్లిమర్రి, నవంబరు 19, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ఇనుకపల్లె మరియు చెన్నంరాజుపల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి జి.పి.ఓ బులేసు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నీమాస్రము గల ఉపయోగాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా సాగు చేసిన ప్రతి పంటను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సంచాలకురాలు చిట్టి నాగలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మరుగుదొడ్డ దినోత్సవం

పుల్లంపేట, నవంబర్ 19 ప్రభాతవార్త:

మండలంలో పుల్లంపేట గ్రామ పంచాయితీ నందు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డిలు కలిసి పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది ప్రకాష్, మంచినీటి సరఫరా వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వేంపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త ః

విద్యార్థులు చదువుతోపాట క్రీడల్లోనూ రాణించాలని వేంపల్లె గ్రంథాలయ అధికారిణి వనజాకుమారి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు పరుగుపందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

పొలం పిలుస్తోంది

కమలాపురం, నవంబరు 19, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలో నల్లింగాయపల్లి మరియు తురకపల్లె గ్రామాలలో మండల వ్యవసాయాధికారి ఎం.సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీడీఏ రమణారెడ్డి, ఏఆర్ఎస్ సైంటిస్ట్ మాధురి, ఏవో పద్మజా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు. రమణారెడ్డి, డీడీఏ డీఆర్‌సీ రైతులతో మాట్లాడుతూ వివిధ పంటలలో విత్తనశుద్ధి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. రబీ సీజన్‌లో కంది, నువ్వులు, వేరుశనగ తదితర పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల మందుల పిచికారి తదితర విషయాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లింగాయపల్లె సర్పంచి మరియు రైతులు గ్రామ వ్యవసాయ సహాయకురాలు వెంకటేశ్వరి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ఖాజీపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖ గ్రంథాలయం ఖాజీపేటలోని 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వాహకులు కే.హరికృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారి-2 సత్య నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్క విధ్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 సత్య నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయానికి రావడం పేపర్ చదవడం అటవాలు చేసుకోవాలని విధ్యార్థులకు సూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సంధర్భంగా నిర్వహించిన వివిధధ రకాల వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో పాల్గొని గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ శాఖ నిర్వహణాధికారి హరికృష్ణ మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని మాత్రం ఖచ్చితంగా చదివి తీరాలి అందులోని మంచి సారంశాన్ని గ్రహించాలి అలాంటి మంచి పుస్తకాల బాండాగారమే గ్రంథాలయాలని అలాంటి ఈ గ్రంథాలయాలకు ప్రతిరోజు వెళ్లి పస్తకాలని చదవటం అలవాటు చేసుకొని సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా సమాజంలో పేరు తెచ్చుకోవాలని విధ్యార్థులకు సూచించారు. తర్వాత సేవ అనే పదం ఎక్కడ అయితే వినబడుతుంతో అక్కడ వాలిపోయి తనవంతు సేవల్ని అందించే సేవాసంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉమాదేవి, మీకోసం సేవాసంస్థ పుల్లగూర విష్ణువర్ధన్, పుల్లగూర ఉపేంద్ర, బిడిసి నిర్వాహకులు శివశంకర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన జిల్లా పరిషత్ సీఈఓ

ఖాజీపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:

ప్రపంచ పారిశుద్ధ్య కార్మికుల దినోత్సవం సంధర్భంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహక అధికారిణి ఓబులమ్మ, ఖాజీపేట పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఖాజీపేట ఎంపీడీఓ దివిజ సంపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ హాజరై పారిశుద్ధ్య కార్మికులని సన్మానించి కార్మికుల సేవల్ని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఎంపీడీఓ దివిజ సంపతి, అడ్మినిస్ట్రేషన్ అధికారి రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత, ఖాజీపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి, బిల్ కలెక్టర్ రామమోహన్ రెడ్డి మరియు పంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జయంతి సంధర్భంగా నివాళులు

ఖాజీపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:

భారత మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధి 107వ జయంతి ఉత్సవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మెన్ గున్నంబాడి వెంకటరమణ, బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ఇందిరా గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ ఇందిరా గాంధి భారతదేశ ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవ మరువలేమన్నారు. ఈనాడు ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ స్థలాల రూపంలో ప్రతి ఒక్కరి గుండెల్లో ఉన్నారన్నారు. పేదవాళ్లకు ధైర్యం ఇచ్చి దేశానికి సుపరిపాలన అందించి ఇందిరమ్మ రాజ్యం అనేలా ఈనాటికి గుర్తుండేలా దేశానికి ఒక గుర్తింపు తెచ్చారని అన్నారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడి పేదవాళ్లకి ఇన్ని సంవత్సరాలు అయినా సహాయపడింది లేదని విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరమ్మ లాంటి ధీర నాయకురాలి 107వ జయంతి వేడుకల్పి జరుపుకోవడం అమహనీయురాలి సేవల్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం మనకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గున్నంపాటి వెంకటరమణ, నూర్‌బాష, మండల విద్యాశాఖ అధికారిణి, ఉపాధ్యాయులు మరియు విధ్యార్థినులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

దువ్వూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

మేజర్ పంచాయతీ అయినా దువ్వూరు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రపంచ పారిశుద్ధ్య కార్మికుల దినోత్సవం సంధర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ ఘనంగా సన్మానించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల వల్లనే గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయని అందువల్ల వారిని సన్మానించడం సంతోష దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, ఏఈ శివకుమార్, కార్యదర్శి సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

చేనేత వికాస విభాగం ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అతికారి కృష్ణ

సిద్దవటం, నవంబరు 19, ప్రభాతవార్త:

జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావును రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలో ఉన్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టు విపరీతంగా పెరగడం వల్ల చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోడూరు మనీ, నరసింహా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంట భీమాను సద్వినియోగం చేసుకోండి

చిన్నమండెం, నవంబర్ 19 ప్రభాతవార్త

పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీలత తెలిపారు. మంగళవారం చిన్నమండెం గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టమోటకు ఏకరాకు రూ 1600, వేరుశనగ కు రూ96 బ్యాంకు ద్వారా బీమా చెల్లించాలన్నరు. వీటికీ డిసెంబర్ 15 వరకు గడువుందన్నరు. వరికి రూ126 డిసెంబర్31 లోపల చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలన్నారు. అలాగే రబీలో సాగును రైతులు ఈ క్రాప్ చేయించుకోవాలి అని తెలిపారు. మామిడి పూతలో సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవాయాధికారి గీత, కేవికే సిటిస్ట్ పీరూ సాబ్ డిఆర్ సి ఏ ఓసుచిత్ర రైతులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే పుట్టా

బ్రహ్మంగారి మఠం, నవంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జింకలనగర్ లో 13 లక్షల ప్రభుత్వ వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉందని విషయాన్ని స్థానిక టిడిపి నాయకుడు శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి,సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు గండి సునీల్ గ్రామ ప్రజలు కలసి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు జింకల నగర్ ప్రజల నీటి సమస్యను చర్చించి సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల డెవలప్మెంట్ అధికారి వెంగముని రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ మంగళవారం నాడు వాటర్ ట్యాంక్ కి నీటి సరఫరా కొరకు కొత్త బోరును వేయించి సమీప గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు, ఏళ్ల తరబడి తాగునీటి కోసం అనేక అవస్థలు పడు

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

యర్రగుంట్ల నవంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని చిలమకూరు గ్రామంలో సచివాలయం1 నందు ఏర్పాటుచేసిన ఆధార్ క్యాంపు మంగళవారం రమణయ్య సందర్శించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బుధవారం వరకు చిలమకూర్లో నిర్వహించబడునని, 29వ తేదీ వరకు వివిధ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొత్తగా ఆధార్ నమోదు,ఆధార్ కార్డులో తప్పులు సరి చేసుకోవడం వంటి ఇవే కాకుండా, ఆధార్ తో మొబైల్ నెంబర్ లింక్, చిరునామా మార్పులు చేర్పులతోపాటు, ఆధార్ అప్డేట్ మొదలగు ఆధార్ సర్వీసులు కొరకు క్యాంపు నిర్వహించామని ఈ క్యాంపు 19వ తేది నుండి 29వ తేదీ వరకు దాదాపు 10 రోజులపాటు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ చదవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

యర్రగుంట్ల నవంబర్ 19 ప్రభాతవార్త

ఈనెల 22న విజయవాడ విద్యుత్ సౌదాలో జరుగుతున్న హ్యూమన్ రిసోర్స్(హెచ్ఆర్) కమిటీ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కాంటాక్ట్ కార్మికుల జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారుబోయిన రాము మంగళవారం ఆర్ టి పి లోని ప్రాంతీయ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలు థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దుచేసి సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసుకొని సంస్థ ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు ఏప్రిల్ 2022 నుంచి రావలసిన పిఆర్సిలోని బకాయిలు చెల్లించే విధంగా మార్గదర్శకాలు విడుదల చేయాలని, విద్యుత్ యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఏ ఐ టి యు సి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల జెన్కో విభాగ కార్యదర్శి రాము తెలిపారు.

గ్రంథాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

యర్రగుంట్ల నవంబర్ 19 ప్రభాత వార్త

యర్రగుంట్ల శాఖ గ్రంథాలయం నందు మంగళవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోగటం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకులకు నిర్వహించే స్థలాన్ని పరిశీలన

ముద్దనూరు, నవంబర్, 19, ప్రభాత వార్త:

మండలంలోని నూతనంగా మూడు పెట్రోల్ బంకులు నిర్మించేందుకు భూ మార్పిడి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మంగపట్నం, చిన్న దుద్యాల, ఉప్పులూరు, గ్రామాలలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్వహించేందుకు భూ మార్పిడికి దరఖాస్తు అనంతరం మంగళవారం నాడు జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ మండల తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిశీలన అధికారి, ఆ గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలి

చెన్నూరు :నవంబర్ 19 (ప్రభాతవార్త) :

పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న పలు రకాల వార్తాపత్రికలతో పాటు అన్ని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభం కోరారు. ప్రభుత్వ శాఖా గ్రంథాలయం చెన్నూరు లో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వాహకులు కే.హరి కృష్ణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ ఏ.పద్మనాభం గారు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రతీ రోజు ఒక గంట సేపు అయినా గ్రంథాలయానికి రావడం పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల లో జరిపిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ టీచర్ ఏ. సి వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్ టీచర్ ఆర్. రంగనాయకులు, బి .డి. సి నిర్వాహకురాలు జి .అరుణకుమారి పాల్గొన్నారు.

108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

వాల్మీకిపురం, నవంబర్ 19 ప్రభాతవార్త:

108 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ 108 సిబ్బంది 108 వాహనం వద్ద నిల్చొని నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 ఉద్యోగుల సమస్యలను ఈ నెల 11లోపు పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 25 నుంచి మండల కేంద్రాల్లో సమ్మెలోకి దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పైలెట్లు మహేష్, రమేష్, శ్రీనాథ్, ఇఎంటి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలి

వాల్మీకిపురం, నవంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సీఎం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మురేవాండ్లపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ పథకం అమలులో ఉందని, ఈ పథకాన్ని నిరుపేదలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు



పీలేరు నవంబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థి దశలో ఉన్నప్పుడు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ రామ్మూర్తి, విశ్రాంత జైళ్ల శాఖ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.పీలేరులోని వీఎస్ఎన్ సిద్ధార్థ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం వాళ్ళిద్దరూ విద్యార్థులకు ప్రేరణత్మక తరగతులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు సెల్ ఫోన్స్, ఆన్లైన్ గేమ్స్, టీవీలు వంటి కాలక్షేపాలకు దూరంగా ఉండాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే అంశాలను నిత్యం రివిజన్ చేసుకుంటూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించిన విద్యార్థులే భవిష్యత్తులో ఉన్నతంగా రాణించగలరని, ఈ విషయాన్ని గుర్తించుకొని మసులుకోవాలన్నారు. అనంతరం వారు పలు నీతి కథలు, పాఠ్యాంశాలలోని వివిధ అంశాలను ఆకలింపు చేసుకునే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ భాగవతారిని స్వర్ణలత, వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాదిహామీ పథకంలో 42వేల రికవరి

పెద్దమండ్యం నవంబర్ 19 ప్రభాతవార్త

ఉపాది హామీ పథకంలో 1-4-2023 నుండి 31-3-2024వరకూ జరిగిన, ఆర్డబ్ల్యూఎస్, హసింగ్, పంచాయితీరాజ్ పనులకుగాను రూ.11.78 కోట్లరూపాయలు వెచ్చించి 1219పనులు చేపట్టారు. అందులో మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగసభలో 17 పంచాయితీలలోజరిగిన పనులకు అందులోని తప్పులను డిఆర్పిలు వివరించారు. రైతలకు చేపట్టిన పనులు మొక్కలు, వ్యవసాయపనులు, ఫారంఫండ ్,కాలనీఇండ్లు తదితరువాటిపై తప్పులను డ్వామాపిడి వెంకటరత్నంకు వివిరించారు. వాటిపైకొంత వెసులుబాటు కల్పించి జరిగిన తప్పులకురూ.42వేలు రికవరీకి ఆదేశించారు.చనిపోయిన మొక్కలస్థానంలో చెట్లనునాటించాలని ఆదేశించారు. ఫీల్డ్అసిస్టెంట్లకు 5వేల రూపాయల జరిమానా విధించారు. ఇలాంటి పొరపాట్లు మళ్ళీపునరావతం అయితే మొత్తం మీతోనే రికవరీ చేయిస్తామని హెచ్చరించారు. పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని ఏపివో మురళికి సూచించారు. చిన్న తప్పులను కూడా సరిచేయకపోవడం ఏంటని పీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు హెచ్చరించారు. ప్రతి కూలీకి వందరోజులపని కల్పించాలని తెలిపారు.కూలీలశాతంపెంచి పనుల్లో జాప్యం లేకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏపిడి ప్రతాప్, ఏపిడి మధుబాబు, ఎస్సార్పీ సుబ్బారావ్, ఎంపిపి పూర్ణచంద్రిక, ఎం పిడివో

హలో మాల ... ఛలో పలమనేరు...

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః

ఈనెల 23వ తేదీన పలమనేరులో జరుగు హలో మాల ఛలో పలమనేరు కార్యక్రమం జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివయ్య తెలిపారు. ఈకార్యక్రమం ఉద్దేశ్యం ఎస్సీ వర్గీకరణ పట్ల మాలలు ఐక్యంగా ఉండాలని ఈయొక్క వర్గీకరణ వల్ల ఎంత నష్టం జరుగుతుందని మాలలకు తెలియజేయడానికే ఈ యొక్క హలో మాల ఛలో పలమనేరు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి ప్రతి మండలం నుంచి మాల మేధావులు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థులు, మాల ప్రజా సంఘాలు అందరూ తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకటస్వామి, నాగార్జున, రగు, సుధాకర్, శ్రీనివాసులు, ప్రవీణ్కుమార్, కేవి.రమణ, అశోక్, కమలాకర్, ప్రభాకర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని 107వ జయంతి

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః

భారతరత్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్యుఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిసంపత్కుమార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాన్ని స్థాపించి నేడు సామాన్యులను నాయకులుగా తీర్చిదిద్ది దేశ వ్యాప్తంగా అనేక మందిని ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, సీఎంలు కావడదానికి ఆవకాశాన్ని కల్పించాలని గుర్తుచేసుకున్నారు. ఆమె మనువడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్, లోకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

వాల్మీకిపురం, నవంబరు 19 ప్రభాతవార్తః

వీరనారి ఝాన్సీల క్ష్మీబాయి జయంతిని జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో పరాక్రమవంతురాలైన మహిళ ఝాన్సీలక్ష్మీబాయి 1823 నవంబరు 19న మహారాష్ట్రలోని సతరాలిలో జన్మించింది. ఆమె అసలు పేరు మణికర్ణిక అన్నారు. చిన్న తనం నుంచి కత్తిసాము, గుర్రంస్వారీ తదితర విన్యాసాలు చేశారు,. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, హెచ్ఎం నాగసునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

వాల్మీకిపురం, నవంబరు 19 ప్రభాతవార్తః

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా వాల్మీకిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీ వాల్మీకిపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచి గంగులమ్మ, ఉపసర్పంచి శ్రీకేశవరెడ్డి, ఎంపీడీఓ మనోహర్రాజు ఈవోపీఆర్డీ సుధాకర్రెడ్డి, ఈఓ రవీంద్రనాథ్ పంచాయతీకార్మికులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వీరబల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:

నేడు బుధవారం మండల సర్వసభ సమావేశం నిర్వహించబడునని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. ఉదయం పదిగంటలకు 10 గంటలకు ప్రారంభమవుతున్నట్లు ఆమె చెప్పారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబరు జడ్పిటిసి, తప్పక హాజరు కావాలని చెప్పారు.

డస్ట్బిన్లు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః

గ్రామ పంచాయతీ పరిధిలోని మదనపల్లె రోడ్డు, తిరుపతి రోడ్డు, కడపరోడ్డు, చిత్తూరు మెయిన్ రోడ్డు నందు గల దుకాణషాపుల యజమానులందరికి గ్రామ పంచాయతీవారు తెలియజేయడం ఏమనా..! మీయొక్క షాపుల ముందు తప్పనిసరిగా డస్ట్బిన్ ఏర్పాటుచేసుకోవాలి అందులో మీ చెత్తను వేయాల్సిందిగా కోరారు. అలా కాకుండా పబ్లిక్ వీదుల యందు మెయిన్రోడ్డు నందు వేసినచో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 271 ప్రకారం చెత్త రోడ్డుపై వేయడం నేరం అందుకు జరిమానా విధిస్తూ మీషాపులకు సంబంధించినటువంటి ట్రేడ్ లైసెన్సు రద్దు చేయబడును. ఒక వేళ మీ డస్ట్బిన్ నందు చెత్తను పంచాయతీవారు తీసుకువెల్లనిచో అలాగే వీధి దీపాలు వెలగనియడల రిపేరు ఉన్నట్లయితే , తాగునీటి సమస్య ఉన్నచో పని దినములయందు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పంచాయతీ టోల్ ఫ్రీ నెంబరు 9704440024కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మన ఊరు మన స్వచ్ఛత మన పీలేరులో భాగస్వామ్యం అయి గ్రామ పంచాయతీనిపరిశుభ్రంగా ఉంచుటకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని గ్రామ పంచాయతీవారు కోరారు.

గ్రీన్ అంబాసిడర్లకు ఘనంగా సన్మానం

అట్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సచివాలయం నందు వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లకు ఎంపీడీవో భాస్కర్ బాబు, మరియు అట్లూరు సర్పంచి ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని గ్రీన్ అంబాసిడర్ల సేవలు అమోఘమని వెలకట్టలేవని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు బియ్యం ప్యాకెట్తో పాటు కొన్ని నిత్యవసర సరుకుల తో పాటు చెత్త సేకరణ పనిముట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆనందరావు, సుబ్బరాయుడు మరియు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల పనులు ప్రారంభం

మైదుకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

మండలంలోని తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్ల పనుల కార్యక్రమంలో భాగంగా మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య (సి.వి.యస్) మరియు వెంకట ప్రసాద్ (డీలర్), ఆధ్వర్యంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, సురేంద్ర, గుర్రయ,గుర్రప్ప, వెంకటయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ పటానికి నివాళులు

మైదుకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు మంగళవారం మహిళా దినోత్సవ సందర్భంగా ఇందిరాగాంధీ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. వారోత్సవాల భాగంగా గ్రంథాలయంలో పాఠకులకు పుస్తకాల అవగాహన, చదివించడం, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాల గురించి తెలియజేయడం. ఈ అవకాశాలను పాఠకులు వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ రావు తెలియజేశారు.

రేపు ఉచిత పశు వైద్య శిబిరం

సుండుపల్లి, నవంబర్19, ప్రభాతవార్త:

జిల్లా పశు గణభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో. ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం మరియు సంకరజాతి దూడల ప్రదర్శన. 20.11.2024 ఉదయం8 గం నుండి సాయంత్రం వరకు మడితాడు గ్రామం,కురువపల్లి నందు జరుగునని సుండుపల్లి పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పాడి రైతులు, గొర్రెలు మరియు మేకల పెంపకదారులు తమ పాడి పశువులకు, జీవాలకు ఉచిత పశు వైద్య సేవలు సూచనలు పొందవ లసినదిగా తెలియజేశారు. అనంతరం దూడల ప్రదర్శన ఉంటుందని ప్రదర్శనలో ఎంపిక చేయబడిన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని తెలియజేశారు.

పురవీధుల్లో ర్యాలీ

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మంగళవారం కురబలకోట పురవీధుల్లో విద్యార్థులు, అధికారులు, వైద్యసిబ్బంది ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుబయట మలమూత్ర విషర్జన చేయరాదని, ప్రతి ఇంటికి ప్రభుత్వం విరివిగా మంజూరుచేసిన మరుగుదొడ్లను ఉపయోగించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ గంగయ్య సూచించారు. పురవీదుల్లో విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగయ్య, కురబలకోట గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్, తహశీల్దార్ తపశ్వని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కురబలకోట మండలంలోని అంగళ్ళు పంచాయితీ సర్వేనెంబర్ 220/2బిలో హంద్రీనీవా కాలువకు సంబంధించిన భూమిని అక్రమంగా విక్రయించిన రియల్టర్లపై కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు క్రిష్ణప్ప, సాంబశివలు డిమాండ్ చేశారు. హెచ్ఎన్ఎస్ఎస్కు సంబంధించిన భూమిని అక్రమంగా అనధికార వెంచర్లు వేసి ప్లాట్లు విక్రయించిన అప్పటి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని వారు ఆరోపించారు. మంగళవారం ఆక్రమణకు గురైన భూమినిన సిపిఐ నాయకులు పరిశీలించి మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

సిటిఎం రోడ్డు విస్తరణపై అధికారులు సర్వే

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :

సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలో ప్రధానంగా ఉన్న సిటిఎం రోడ్డు విస్తరణపై మంగళవారం మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్బి అధికారులు సర్వే చేశారు. ఇటీవలే సిటిఎం రోడ్డులో ఉన్న చింతచెట్లును తొలగించడం జరిగింది. ప్రధానంగా ఈ మార్గంలో ట్రాఫిక్ నియంత్రణకు ఎమ్మెల్యే షాజహాన్బాషా చూపిన చొరవ పట్ల పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను అభినందించడం జరిగింది. అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు సర్వే చేపట్టారు. రోడ్డు వెడల్పు, పొడవును సర్వే చేశారు. పట్టణ రెవెన్యూమ్యాప్ ప్రకారం సిటిఎం రోడ్డు విస్తరణపై సర్వే అనంతరం ఆక్రమణలు తొలగింపుకు మార్కింగ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సర్వే కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ప్లానింగ్ అధికారి జకీరా, మున్సిపల్ సర్వేయర్ రెడ్డమ్మ, రెవెన్యూ సర్వేయర్ సుబ్రమణ్యం, అర్అండ్బి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీ

చిన్నమండెం, నవంబర్ 19, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్ 14నుండి 20వ తేది వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తుంది మండలంలోని జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 1. గ్రంథాలయ ప్రాముఖ్యత 2 విజ్ఞాన వారసత్వం గ్రంథాలయ పాత్ర 3 డిజిటల్ యుగంలో గ్రంథాలయ పాత్ర 4 వ్యాసం తెలుగులో రాయాలి. ఈ కార్యక్రమంలో టీచర్ మహమ్మద్ ఖాసిం పర్యవేక్షణలో గ్రంథ పాలకుడు ఆంజనేలురెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి వాడుదం, ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం

చిన్నమండెం, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రములో జరిగిన ర్యాలీలో ఈ ఓ పిఆర్డి, శేకర్నాయక్, యం ఈఓ శివానాయక్ మరుగుదొడ్డి వాడుదాం ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం అని ప్రజలకు తెలిపారు. పురవీధులలో నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రజలతో ర్యలినిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వివిదశాకల అధికారులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల విగ్రహాల ప్రతిష్ట

వీరబల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:

మండలంలో పెద్దివీడు పంచాయతీలో కొత్తపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీతారాముల దేవాలయంలో బుధవారం ఘనంగా సీతారాముల లక్ష్మణ హనుమాన్ విగ్రహాల ప్రతిష్ట నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని స్థానిక నాయకులు ప్రజలు భక్తులు హాజరై ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

గ్రంథాలయ టాలెంట్ టెస్ట్ పోటీలు

సుండుపల్లి,నవంబర్ 19, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు విద్యార్థినీ విద్యార్థులకు మహిళ సాధికారత గురించి అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు,వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ మహిళలు అనేక గొప్ప విజయాలు సాధించాలని, జీవితంలో బాగా అభివృద్ధి చెందాలని, జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని కొనియాడారు. అలాగే గ్రంథాలయ అధికారి రెడ్డిశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని మీ లక్ష్యాలని సాధించాలని తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విజేతలకి 20వ తేదీన బహుమతుల ప్రధానోత్సవం జరుగునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు, మహబూబ్ భాష తెలుగు ఉపాధ్యాయులు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

లక్కిరెడ్డిపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త

కష్టపడి చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నమయ్య జిల్లా డి.ఈ.వో డాక్టర్ సుబ్రమణ్యం ప

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

అట్లూరు, నవంబర్ 19, ప్రభాత వార్త :

పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న పలు రకాల వార్తా పత్రికలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని గ్రంథాలయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఆయన మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందీ పండిట్ చంద్రకళ మరియు శ్రీవిద్య హై స్కూల్ ఉపాధ్యాయురాలు కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు, ఈవోపీఆర్డి శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆనంద రావు, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేష్ మరియు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది.

రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

గాలివీడు, నవంబర్ 19(ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఎగువగొట్టివీడు, గోరాన్‌చెరువు గ్రామాల్లో ఉద్యాన శాఖ అధికారిణి నాగమణి ఆధ్వర్యంలో మామిడి పూత, పిందె సమయంలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూత త్వరగా, ఒకేసారి రావడానికి ఆడ పూల శాతం పెరగడానికి పిచికారీ చేయాల్సిన మందుల వివరాలను వివరించారు. మామిడి రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు జయరాణి, వ్యవసాయాధికారి రమణారెడ్డి, ఏఈఓ మనీ, రైతు సేవా కేంద్ర సహాయకులు మారుతీ, రాజు, రైతులు పాల్గొన్నారు.

శివాలయంలో మృత్యుంజయ మహా హోమం

ప్రొద్దుటూరు, నవంబర్ 19(ప్రభాతవార్త):

పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ మహా హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత మృత్యుంజయ మహా హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం, ప్రజలు పాల్గొన్నారు.

పోషణ భృతి, మనోవర్తి లేదా మెయింటెనెన్స్ అనేది అన్ని మతాల వారికి వర్తిస్తుంది

(సిఆర్‌పిసిలోని సెక్షన్ 125 స్పష్టీకరణ - లౌకిక స్వభావం కలిగిన ఈ సెక్షన్ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు)

బద్వేలు లీగల్, నవంబరు 19 ప్రభాతవార్త :

పోషణ భృతి, మనోవర్తి లేదా మెయింటెనెన్స్ సంబంధించిన చట్టాలు వివిధ మతాలకు వేర్వేరుగా ఉన్నప్పటికీ 1973వ సంవత్సరపు సిఆర్‌పిసి మాత్రం దేశంలోని అన్ని మతాల వారికి వర్తిస్తుంది. ఒక వ్యక్తి జీవనము కొనసాగించేందుకు అందించాల్సిన సరఫరా సదుపాయాలను మెయింటెనెన్స్ అంటారు. ఉండటానికి ఆశ్రయం, ఆహారం, బట్టలతో పాటు జీవనానికి అవసరమైన అన్ని అత్యావశ్యక అంశాలు మెయింటెనెన్స్ పరిధిలోకే వస్తాయి. విడిపోయిన భార్యకు మెయింటెనెన్స్ ఏర్పాటుకు సిఆర్‌పిసిలోని 125వ సెక్షన్ వీలు కలిగిస్తుంది. లౌకిక స్వభావము కలిగిన ఈ సెక్షన్ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. వ్యక్తి మతం ఏదీ అన్న అంశంతో సంబంధం లేకుండా అన్ని మతాల వారికి ఈ సెక్షన్ వర్తిస్తుంది. షాబానో కేసును ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ముస్లీం మహిళల హక్కుల విషయములో షాబానో కేసు న్యాయ చరిత్రలోనే ఒక మైలురాయిలా నిలిచిపోయింది. తనకు, పిల్లలకు మెయింటెనెన్స్ కావాలంటూ షాబానో 1978వ సంవత్సరంలో భర్తపై కేసు పెట్టగా ముస్లీం పర్సనల్ చట్టం ప్రకారం ఆమెకు మెయింటెనెన్స్ ఇవ్వాల్సిన అవసరం లేదన్న షాబానో భర్త వాదనలను తిరస్కరిస్తూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఈ తీర్పును వెలువరించింది. భారత దేశంలో పౌరులందరికీ సిఆర్‌పిసి వర్తిస్తుందని 1985 లోనే సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. షాబానోకు మెయింటెనెన్స్ ఇవ్వాలని కూడా స్పష్టంగా ఆదేశాలను జారీ చేసింది. న్యాయ ప్రక్రియలో వైరం తేవడం ఎవరికీ ప్రయోజనకరం కాదని, ఎవరికీ ఇబ్బంది కలగని రీతిలో కుటుంబ సమస్యలను పరిష్కరించడమే కుటుంబ న్యాయస్థానాలు (ఫ్యామిలీ కోర్టు), కౌన్సిలింగ్ కేంద్రాలు, మధ్య వర్తిత్వ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యము. అందుబాటులో ఉన్న విధానాలతోనే సమస్యకు సత్వర పరిష్కారం లభించేలా న్యాయ వ్యవస్థ సిబ్బంది చూడాలే కానీ జీవితాలు నాశనం కాకుండా చూడటంలో వెలకట్టలేని పాత్రను న్యాయ సిబ్బంది పాత్ర పోషిస్తుందని కూడా సుప్రీం కోర్టు ఈ తీర్పులో స్పష్టతనిచ్చింది.

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

కమలాపురం, నవంబరు 19, ప్రభాతవార్త:



వరల్డ్ టాయిలెట్ల డే సందర్భంగా కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామ పంచాయతీలోని సచివాలయ ఆవరణలో క్లాప్ మిత్ర వారికి జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో జ్యోతి, విస్తరణాధికారి కెజియా, ఆర్‌డబ్ల్యూఎస్ రాజేష్, మండల ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, సర్పంచి శిరిగిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, క్లాప్ మిత్రకు జాకెట్ మరియు బూట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో మెనూ పాటించని సిబ్బంది

ముద్దనూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

మండలంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించే సిబ్బంది, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వం అమలు చేసిన మెనూపకారం భోజనాన్ని అందించాల్సి ఉండగా సిబ్బంది వారికి నచ్చిన వంటలను విద్యార్థులకు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు కూరగాయల పల్వ, ఆలు కుర్మా కోడి గుడ్డు ఏర్పాటు చేయాల్సి ఉండగా, పులిహోర అన్నం చట్నీ వడ్డిస్తున్నారని ప్రశ్నిస్తే మాకు నచ్చిన విధంగా విద్యార్థులకు భోజనాన్ని అందిస్తామని సిబ్బంది ఉపాధ్యాయులు పొంతన లేనివిధంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. విద్యార్థులు భోజనాన్ని ఎక్కడపడితే అక్కడ పాఠశాల ఆవరణలో గోడలపై, చెట్ల కింద భోంచేస్తున్నారని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే మేము అందరినీ క్రమశిక్షణలో ఎలా చేయాలి అనడం బాధాకరమైన విషయం అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోవడం సమయపాలన పాటించకపోవడం అనేది విద్యార్థులను మోసం చేసి నట్టే అని విమర్శించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చూడా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య, జమ్మలమడుగు డివి జన్ అధ్యక్షులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు చేరిన మెగా క్రికెట్ టోర్నమెంట్

బద్వేలు అర్బన్, నవంబర్ 19 (ప్రభాతవార్త) :

గత మూడురోజులుగా బద్వేలులో జరుగుతున్న యాదవుల మెగా క్రికెట్ టోర్నమెంటు మంగళవారం ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫైనల్‌లో సునీల్ యాదవ్ ఫ్రెండ్ మరియు శివానగర్ యాదవ్ కింగ్స్ మ్యాచ్ ఆడగా, ఈ మ్యాచ్‌లో సునీల్ యాదవ్ ఫ్రెండ్స్ టీం 12 ఓవర్లకు 84 పరుగులు చేయడం జరిగింది. ఈ ఆటలో గట్టి పోటీని ఇస్తూ శివానగర్ యాదవ్ కింగ్స్ 12 ఓవర్లు ముగిసే సమయానికి 78 పరుగులుచేయడం జరిగింది. సునీల్‌యాదవ్ ఫ్రెండ్ టీంకు 15116, శివానగర్ కింగ్స్ 10,116లతో పాటు మరోక టీం ఫ్యూచర్ వైబ్స్ టీం ఆటలో నిలిచింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడలలో శివానగర్‌కు చెందిన బొడ్డు తిరుపతి యాదవ్ ఆటలో అత్యంతప్రతిభను చూప డమేకాక, కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా తన బృందంతో కలిసి పనిచేశారు. అలాగేఈ క్రీడలను ప్రోత్సహించిన యాదవులందరికీ మరియు తనకు సహకారం అందించి టీం సభ్యులకు తిరుపతి యాదవ్ ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు.

మరుగుదొడ్ల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మండల విద్యాశాఖ అధికారి నాగ స్వర్ణలత

ఖాజీపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఖాజీపేట నందు సార్ఫ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి నాగ స్వర్ణలత మాట్లాడుతూ 2010లో ఐక్యరాజ్య సమితి నీరు పారిశుద్ధ్యంపై మానవహక్కును ప్రథమ హక్కుగా ప్రకటించడంతో, ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంగా ప్రకటించిందని వాటిని మనం మన బాధ్యతగా వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ఆమె తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 4.2 బిలియన్ ప్రజలు అపరిశుభ్రమైన వాతావరణంలో నివసిస్తున్నారని, 673మిలియన్ల ప్రజలు ఇప్పటికి బహిరంగ మలవిసర్జనను అభ్యసిస్తున్నారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి-2 సత్య నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 892 మిలియన్ల మంది బహిరంగ మలవిసర్జన కొనసాగిస్తున్నారని, దీంతో తరచుగా డయేరియా వ్యాధుల వ్యాప్తికి కారణమవుతుంది అని, పారిశుద్ధ్య లోపం, కలుషిత నీటి వనరుల కారణంగా ప్రతిరోజు 1000మంది చిన్నారులు మరణిస్తున్నారు. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు మరుగుదొడ్లను ప్రతిరోజు శుభ్రం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న చెన్నమ్మ, వరలక్ష్మి దేవిలను మండల విద్యాశాఖ అధికారి నాగ స్వర్ణలత, సత్య నాగరాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాతమ్మల చేతులమీదుగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమాదేవి, డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

దువ్వూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:

పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, జొన్న, మొక్కజొన్న పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలని అన్నారు. రబీ పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని, పంటల భీమాను సాగు చేసిన పంటలకు భీమా చేసుకోవాలని సబ్సిడి పైన డ్రిప్ మరియు స్ప్రింకర్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు రాజేష్, యూనిట్ ఇంచార్జ్ సీ.రవి, ఐసీఆర్‌పీలు ఆదిలక్ష్మి, వెంకట సురేష్, సుజాత, రమాదేవి మరియు రైతులు పాల్గొన్నారు.

ఏపీజీబీ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**పులివెందుల, నవంబరు 19, ప్రభాతవార్త ఃఃః